

# డిగ్రీలో డిఫెన్స్, సెక్యూరిటీ కోర్సులు

● విమానయాన రంగంలో బోలెడు ఉపాధి అవకాశాలు
● అందుబాటులో వేలాది ఉద్యోగాలు ● త్వరలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటిస్తాం ● డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ ● యూజీసీ తాజా నిబంధనల ప్రకారం వర్సిటీల్లో ఖాళీల భర్తీ ● ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ సిలబస్‌ను మార్చుతున్నాం ● డిగ్రీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం దక్కేలా అప్రెంటిస్ విధానం
● ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

6



# డిగ్రీలో డిఫెన్స్, సెక్యూరిటీ కోర్సులు

●విమానయాన రంగంలో బోలెడు ఉపాధి అవకాశాలు ●అందుబాటులో వేలాది ఉద్యోగాలు●త్వరలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటిస్తాం ●డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్●డిగ్రీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం దక్కేలా అప్రెంటిస్ విధానం● ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** విమానయాన రంగంలో వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నా అర్హులైన అభ్యర్థులు లభ్యం కావడం లేదని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి చెప్పారు. విస్తృతమైన ఉపాధి అవకాశాలున్న ఈ రంగంలో తెలంగాణ విద్యార్థులను తీర్చి దిద్దేందుకు డిగ్రీ స్థాయిలో ఏరోనాటికల్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కొత్త విద్యా సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (బీఏ)లో డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ కోర్సులను ప్రవేశ పెడుతున్నట్లు బాలకిష్టా రెడ్డి చెప్పారు.

ఈ కోర్సును 2025-26 విద్యా సంవత్సరం ఎంపిక చేసిన కళాశాలల్లో మాత్రమే ప్రారంభిస్తున్నామని ఆయన ఆంధ్రప్రభకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు దేశంలో,తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటవు తున్నాయని ఇందులో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలున్నా అర్హులైన యువత అందు బాటులో లేరని చెప్పారు. నైపుణ్యం ఉన్న విమానాశ్రయ ఉద్యోగాల కోసం యువత కు విద్యాబోధన చేసి శిక్షణ ఇప్పిం చాలన్న ఆలోచన ఉన్నత విద్యా మండలి పరిశీలనలో ఉందని విద్యా శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో త్వరలో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించి ఈ రంగంలో కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటున్నామని ఆయన పేర్కొన్నారు. నల్సార్ విశ్వ విద్యాలయంలో తాను పనిచేసిన సమయంలో డిఫెన్స్,ఏరో స్పేస్ కు సంబంధించిన న్యాయ కోర్సులను ప్రారంభించానని ఈ కోర్సులకు విశేష ఆదరణ లభించిందని గుర్తు చేశారు. సమాజ అవసరాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని

డిగ్రీ,పీజీ తో పాటు ఇంజనీరింగ్ సిలబస్ ను పూర్తి స్థాయిలో మార్చాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉందని యూజీసీ,ఏఐసీటీఈ నిబంధనలు వారి మార్గదర్శకాలను అనుసరించి సిలబస్ లో మార్పులు చేర్పులు చేపడతామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. డిగ్రీ,పీజీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ ను అందజేసే ప్రతిపాదన కూడా ఉన్నత మండలి పరిశీలనలో ఉందని చెప్పారు.గ్రామీణ,మండల, యోజకవర్గ స్థాయిలో డిగ్రీ,పీజీ కోర్సులను చదువుతున్న విద్యార్థులు పరీక్షల సమయంలో గైడ్లు,టెస్ట్ పేపర్లు చదివు తున్నారని అయితే విద్యార్థులను వీటి నుంచి దూరం చేసి తాము ఎంపిక చేసుకున్న కోర్సుల్లో పరి జ్ఞానం పెంచుకు నేందుకు వీలుగా కోర్సు మెటీరియల్ ను రూపొందించి అం దుబాటులోకి తీసుకురానున్నామని ప్రకటించారు .పీడీఎఫ్ పద్ధతిలో ఈ కోర్సు మెటీరియల్ ను ఉన్నత విద్యా మండలి, ఆయా విశ్వ విద్యాలయాల వెబ్ సైట్ లో అందు బాటులో ఉంచుతామని విద్యార్థులు వాటిని డౌన్ లోడ్ చేసు కుని ప్రిం ట్లు తీసుకుని చదువు కోవచ్చని ఆయన తెలి పారు. కోర్సు మెటీ రియల్ రూపొందించేందుకు నిష్ణాతులైన అధ్యా పకులతో సమాలోచనలు జరుపుతున్నామని అయన చెప్పారు.

## ప్రవేశ పరీక్షల తేదీలపై త్వరలో నిర్ణయం

ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ తో సహా ఈసెట్,ఎడ్ సెట్ ,లాసెట్, ఐసెట్,పీజీ ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ తేదీల విషయంలో నిర్ణయం తీసుకుని ప్రకటి స్తామని చెప్పారు.పరీక్షలు నిర్వహించే తేదీల వివరాలను



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదించామని ఫైలుపై సీఎం ఆమోద ముద్ర పడిన వెంటనే తేదీల వివరాలను ప్రకటి స్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 11 విశ్వ విద్యాల యాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూజీసీ తాజాగా ప్రకటించిన మార్గదర్శకాలకు లోబడి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు.

వర్సిటీల్లో అధ్యాపలకుల ఖాళీల భర్తీకి అనుసరిం చాల్సిన విధానంపై ప్రభుత్వం అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపకులపతి ఘంటా చక్రపాణి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ అధ్యయనం చేస్తోందని ఇందుకు సంబంధించిన నివేదిక త్వరలోనే ప్రభుత్వానికి అంద జేస్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీల భర్తీ ఎంతో అత్యవసరమని అయన అభిప్రాయపడ్డారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ ఇతర కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు లభ్య మయ్యేలా రెండు,మూడు నెలల పాటు (అప్రెంటిస్) శిక్షణ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చామని ఈ ప్రక్రియకు త్వరలోనే శ్రీకారం చుడుతామని అయన పేర్కొన్నారు.

### పరిశ్రమలతో అనుసంధానం

ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమ లతో ఎన్నో అవసరాలు ఉంటాయని వర్సిటీలు,కళాశా లలను పరిశ్రమలతో అనుసంధానం చేసేందుకు చెన్నయ్ ఐఐటీ ఆధ్వర్యంలో మంగళవారం మేధో మధనం నిర్వహించామని ఈ సదస్సుకు జేఎన్టీయూలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధ్యాపకులతోపాటు ఈ విశ్వ విద్యాల యానికి అనుబంధగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులను కూడా ఆహ్వానించామని పేర్కొన్నారు. పరిశ్రమలు ఆశిస్తున్నా కోర్సులేంటి? వారికి ఎటువంటి కోర్సులు చదివిన విద్యార్థులు అవసరమన్న అంశాన్ని చర్చించామని తెలిపారు. జేఎన్టీయూ లో పనిచేసే అధ్యాపకులకు బకాయిపడ్డ యూజీసీ సవరణ వేతనాల బకాయిలు రూ 23 కోట్లను విడుదల చేశామని బోధనేతర సిబ్బంది కి కూడా ఈ బకాయిలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని బాలకిష్టా రెడ్డి ప్రకటించారు.

CS CamScanner

# జెఎన్‌టియుహెచ్‌లో ఘనంగా జరిగిన ఒక్కరోజు వర్క్ షాప్

- అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలు, కోర్సు నిర్మాణ రూపకల్పనపై వర్క్ షాప్ నిర్వహణ
- రాష్ట్రంలోని పలు ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు వేయి మంది హాజరు






**కూకట్‌పల్లి, జనవరి 8, నవభూమి ప్రతినిధి:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూ) హైదరాబాద్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాల కోర్సు నిర్మాణ రూపకల్పన పై ఒక్క రోజు వర్క్‌షాప్ ను బుధవారం జె ఎన్ టి యు హెచ్ వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ యన్ వి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు సుమారు 1000 మంది వరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబలైజేషన్ ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను ప్రభావితం చేస్తోందని అన్నారు. సమాచార వినిమయంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ పరిణామాలలో భారత విద్యా వ్యవస్థ లిబరల్ ఆర్థిక విధానాలు ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రభావంతో ప్రధానమైన మార్పులను ఎదుర్కొంటోందని తెలిపారు. విద్య ఖర్చులు తగ్గించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి, ఐ ఐ టి మద్రాస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం చేయాలన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచడం అనివార్యమని చెప్పారు. విద్యా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారానే, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారగలదని స్పష్టం చేశారు. అనంతరం అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) డైరెక్టర్ డా. అమిత్ దత్ ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా తన ముఖ్య ప్రసంగాన్ని అందించారు. ఈ ప్రసంగంలో ఆయన సాంకేతిక విద్యలో ఆవిష్కరణలు, పరిశోధన, మరియు అంతరశాఖ దృక్పథాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, మరియు జట్టుగా పనిచేయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా సమాజ సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక విద్య అభివృద్ధి కోసం నిర్మాణాత్మక చర్చలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. జేఎన్టీయూ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..ఈ ప్రోగ్రామ్ వల్ల ప్రామాణిక విద్యా ప్రమాణాలతో ఉత్తమమైన విద్యార్థులను తయారు చేయడంలో సహాయ పడుతుందని స్పష్టం చేశారు. వర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ కే. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కరికులం ఫ్రేమ్ వర్క్‌ను మూడు స్థాయిలుగా ప్రాథమిక, మధ్య, అభివృద్ధి స్థాయిలుగా విభజించాలని కోరారు. పరిశ్రమ అవసరాలు, ఇంటర్న్‌షిప్‌లు, హాకథాన్‌లు, ప్రాక్టికల్ శిక్షణ, ఏం ఓ ఓ సి వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంపైదృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అనంతరం గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రొఫెసర్ ప్రతాప్ హరిదాస్, ఇతర గెస్ట్ ఆఫ్ హానర్ ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, చైర్, సెంటర్ ఆఫ్ అవుట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్, ఐ ఐ టీ మద్రాస్, డాక్టర్ శాండీస్ చింతల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఐటి, ఐ టి, ఈ ఎస్ స్కిల్స్ కౌన్సిల్ మరియు నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్, కర్నల్ సాయి శంకర్, పీవీఎస్ఎమ్, నేషనల్ క్వాంటమ్ మిషన్ టెక్నికల్ మేనేజర్, ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, డా. జేపీ టేగర్, లు ఈ వర్క్ షాప్ లో పలు సూచనలను అందిస్తూ ప్రసంగించారు. అండం "గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలను పరిశ్రమ అవసరాల కు అనుగుణం గా అభివృద్ధి చేయడం, ప్రాచీన పద్ధతులను పునర్విమర్శించి, ఆధునిక శాస్త్ర సాంకేతికత, పరిశోధన ఇన్నోవేషన్‌ను సమీకరించాల్సిన అవసరం ఉందని వర్క్ షాప్ లో పలువురు పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థుల ఉపాధి సామర్థ్యాలు పెరగడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణం గా సాంకేతిక పరిజ్ఞానం పొందడం, భారతదేశాన్ని ఇంజినీరింగ్ విద్యలో ప్రపంచస్థాయి స్థాయికి తీసుకువెళ్ళడమనే లక్ష్యాలు గా ఈ సమావేశంలో ప్రతిపాదించబడ్డాయి



